క్లుప్తంగా

విరాళం అందజేత



ఖానాపురం : మండలంలోని ధర్మారావుపేటలో నిర్మిస్తున్న రామాలయం, శివాలయాల నిర్మాణానికి దాతల నుంచి విరాళాలు భారీగా అందుతున్నాయి. కాగా శుక్రవారం గ్రామానికి చెందిన పశువైద్యాధికారి వల్లె సమత–రాజు దంపతులు రూ.50,116లను ఆలయ కమిటీ బాధ్యులకు విరాళంగా అందజేశారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు సాయం

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని అనంతారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు సర్పంచ్ కుటుంబ సభ్యులు తొటి శ్రీలత దేవేందర్ రూ.20,016లను శుక్రవారం విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో రతన్, భిక్షపతి, యుగేందర్, కన్నయ్య, కార్తీక్, రమేష్, నరేందర్, సుధాకర్, సాంబరాజు, సునీల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మైక్ సెట్ బహూకరణ



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయానికి సామాజిక సేవకుడు, బీఆర్ఎస్ మండల నాయకుడు కంది కృష్ణ చైతన్య రెడ్డి మైక్ సెట్‌ను శుక్రవారం బహూకరించారు. అనంతరం స్వాములతో కలిసి పూజలో పాల్గొన్నారు. చంద్రమౌళి, రాజు, బొనగాల శ్రీనివాస్, రమేష్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఖానాపురం : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన అయోధ్యనగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గంగదేవితండాకు చెందిన భద్రమ్మ పని నిమిత్తం అయోధ్యనగర్‌కు వెళ్లింది. పనులు ముగించుకొని నడుచుకుంటూ వస్తుంది. ఈ క్రమంలో నర్సంపేటకు చెందిన యువకుడు ద్విచక్ర వాహనంపై వెళ్తూ భద్రమ్మను ఢీకొట్టాడు. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు కాగా సదరు యువకుడికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం నర్సంపేటకు తరలించారు.

యువతి అదృశ్యం



ప్రత్యూష

నల్లబెల్లి : నల్లబెల్లి గ్రామానికి చెందిన అల్లే రాజు కుమార్తె ప్రత్యూష ఈ నెల 15న కూరగాయలు తీసుకవస్తానని ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో వెతికిన ప్రత్యూష ఆచూకీ తెలియరాలేదు. దీంతో తండ్రి రాజు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అజ్మీరా సురేష్‌నాయక్ తెలిపారు.

తిర్మలాయపల్లిలో వనభోజనాలు

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లిలో ముదిరాజ్ కులస్తులు శుక్రవారం వన భోజనాలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బంగారమ్మ, పెద్దమ్మ, దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో అన్నేపు శంకరమ్మ, వాకిటి సోమలక్ష్మి, లలిత, యాకలక్ష్మి, సునీత, హైమ, దొంతరబోయిన సోమలక్ష్మి, మలికాంబ, ఉపేంద్ర, రఘునమ్మ, యాదమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు .

టీ-ఇన్నోవేషన్ డే

గీసుకొండ : మండలంలోని మరియపురం గ్రామంలో టీ-ఇన్నోవేషన్ డేను శుక్రవారం నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ అల్లం బాలిరెడ్డి మాట్లాడుతూ.. మహిళలు కొత్త ఆవిష్కరణలు చేసి గ్రామానికి గుర్తింపు తేవాలన్నారు. నూతన ఆలోచనలతో ఏదైనా సంస్థను ప్రారంభిస్తే వారికి తమసహకారం ఉంటుందన్నారు. పంచాయతీ కార్యదర్శి నల్లెల స్వప్న, ఏపీఎం సురేశ్, జిల్లా సైన్స్ మాజీ అధికారి రవికిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

నియామకం

రాయపర్తి : మండలంలోని కాట్రపల్లి మసీదు అధ్యక్షుడిగా ఎండి యాకుబ్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయనను మైనార్టీ నాయకులు, మసీదు పెద్దలు యాకుబ్ పాషా, అకీం,అబ్దుల్లా, ఫకీర్, హైమద్ పాషా ,అబ్బాసలీ, యాకుబ్, రఫీ, మైనోద్దీన్, జహంగీర్ తదితరులు సన్మానించారు.

బొడ్రాయి వార్షికోత్సవం

చెన్నారావుపేట : మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బొడ్రాయి వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు సర్పంచ్ తూటి పావని, రమేష్ దంపతులు నూతన వస్త్రాలు సమర్పించారు. వేడుకల్లో గ్రామస్తులు ముత్యం యాకయ్య, సరోజన, ఉప సర్పంచ్ బానోత్ వీరన్న నాయక్, పులిశేరు రాజేందర్, వీరు నాయక్, వెంకన్న, చందర్ ఉన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే అరూరి రమేశ్
- ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ



వర్ధన్నపేట: రంజాన్ దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

వర్ధన్నపేట : మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి క్రాస్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ముస్లింలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న దుస్తులను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రమేశ్ ముస్లింలకు దుస్తుల పంపిణీ చేసి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లింలు 14గంటల పాటు ఉపవాసం ఉంటారని చెప్పారు. పండుగలు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపి శనివారం ముస్లింలు ఘనంగా పండుగ జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ముస్లింలు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ కానుకలు పంపిణీ

చెన్నారావుపేట : రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వం ముస్లింలకు అందిస్తున్న కానుకలు(దుస్తులు) మజీదే మహ్మదీయ కమిటీ అధ్యక్షుడు ఎండీ అయ్యూమ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలోని పేద ముస్లింలు రంజాన్ పండుగ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని పండుగ కానుకలు ప్రభుత్వం అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో బాషు, జాని, మహిళలు తదితరులు ఉన్నారు.

ఇస్లాం శాంతిని బోధిస్తుంది

నల్లబెల్లి : ఇస్లాం మతం శాంతిని బోధిస్తుందని మాజీ ఎంపీపీ బానోత్ సారంగపాణి అన్నారు. మండలంలోని నల్లబెల్లి, నారక్కపేట తదితర గ్రామాలకు చెందిన 50 మంది పేద ముస్లిం కుటుంబాలకు శుక్రవారం రూ.75,000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో నడవాలని కోరారు. రంజాన్ మాసం కుల మతాలకతీతంగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా నిరుపేద ముస్లింలు సారంగపాణి కుటుంబ సభ్యులను దీవించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, సర్పంచ్‌లు మామిండ్ల మోహన్ రెడ్డి, ఊరటి అమరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, ముస్లిం మతపెద్దలు షబీర్, నన్నేసాహెబ్, సద్దాం, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

రాయపర్తి : మండల కేంద్రంలో రంజాన్ మాసం సందర్భంగా మజీద్-ఎ-నూర్‌లో ముస్లింలకు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగుకుమార్ గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పూస మధు, వనజ రాణి, ఎండీ నయీమ్, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ రామ్‌చందర్, నాయకులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



చెన్నారావుపేటలో..

సంగెంలో..

సంగెం : మండలంలోని ముస్లింలకు వరంగల్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీటీసీ సుదర్శన్ హాజరై మాట్లాడుతూ.. హిందూ, ముస్లింల మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దీక్షలు, ఇఫ్తార్ విందులు నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గుండేటి బాబు, కావటి వెంకటయ్య, ఎంపీటీసీ మల్లయ్య, పసునూరి సారంగపాణి, ముస్లిం నాయకులు మన్సూర్ అలీ, ఇస్మాయిల్, పాష, ఖాజాపాష, మైమొద్దిన్, రహమతుల్లా, యాకుబ్ పాషతో పాటు తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి: ఇఫ్తార్ విందులో సుధీర్‌రెడ్డి తదితరులు



సంగెం: ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు



నల్లబెల్లి: నగదు అందజేస్తున్న సారంగపాణి

జేపీఎస్‌లను క్రమబద్ధీకరించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న జేపీఎస్‌లు

నర్సంపేట : నాలుగేళ్ల ప్రొబేషనరీ పీరియడ్ పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని జేపీఎస్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రితో వ్యక్తిగతంగా మాట్లాడి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ విషయాన్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్‌లోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నర్సంపేట రూరల్: కమ్మపల్లిలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట రూరల్ : ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే సమయానికి వడగండ్ల వానతో గతేడాది పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కాగా పంటనష్టంపై ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లగా ప్రత్యేక జీఓతో పరిహారాన్ని మంజూరు చేయడం చాలా సంతోషకరమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని లక్నెపల్లి క్లస్టర్ గ్రామాలైన కమ్మపల్లి, దాసరిపల్లి, రామవరం, లక్నెపల్లి, గ్రామాల్లో 1,152 ఎకరాలకు గాను 855 మంది రైతులు నష్టపోయారని, వారికి పరిహారంగా రూ.55.47లక్షల ఇన్‌పుట్ సబ్సిడీ చెక్కులు మంజూరయ్యాయి. కాగా శుక్రవారం కమ్మపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ కోమాండ్ల జయగోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మోరాల మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వ్యవసాయ అధికారులు, ఉద్యానవనశాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి బీఆర్ఎస్ ప్రభుత్వం

సంగెం : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తోందని ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. గతేడాది జనవరిలో కురిసిన వడగళ్ల వర్షానికి పంటలు నష్టపోయిన మొండ్రాయి క్లస్టర్ రైతులకు ఇన్‌పుడ్ సబ్సిడీ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. మొండ్రాయి క్లస్టర్‌లోని 309మంది రైతులకు 70.3 హెక్టార్లలో మొక్కజొన్న, మిర్చి పంటలు నష్టపోగా రూ.7,87,384ల చెక్కులను అందజేశారు. సర్పంచ్ గూడ కుమారస్వామి, ఎంపీటీసీ కొనకటి రాణి మొగిళి, ఎంపీడీఓ కొముురయ్య, ఏఓ యాకయ్య, హెచ్ఓ తిరుపతి, ఏఈఓ రాజేందర్, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పనులు చేపట్టాలి

- ఏపీడీ సాయిచరణ్



పనులను పరిశీలిస్తున్న ఏపీడీ సాయిచరణ్

ఖానాపురం : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కొలతల ప్రకారం పనులు చేయాలని ఏపీడీ సాయిచరణ్ సూచించారు. ఈ మేరకు మండలంలోని కొత్తూరులో చేపట్టిన ఉపాధిహామీ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలు చేపడుతున్న పనులతో పాటు వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధిహామీ ప్రాంతాల్లో కూలీలకు సరైన వసతులు కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జాబ్‌కార్డులు కలిగిన ప్రతీ ఒక్కరికి ఉపాధిహామీ పనులు కల్పించాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ నర్సరీతో పాటు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుమణవాణి, టీసీ అరుణ్‌కుమార్, కారోబార్ యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ, తహసీల్దార్

నెక్కొండ : వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలి వేంద్రాలు ఎంతగానో దోహదపడుతాయని నెక్కొండ సీఐ హథీరాం నాయక్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో శుక్రవారం నవత ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని సీఐ ప్రారంభించి, మాట్లాడారు. ప్రజల్ని సురక్షితంగా చేరవేయడంలో ఆటో డ్రైవర్లు బాధ్యతతో పాటు సామాజిక సేవలో రాణించడం అభినందనీయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ డీఎస్ వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, ఆర్ఐ నరేందర్, నవత ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు మోండె సురేష్, సభ్యులు శ్రీరంగం శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాస్, వెన్న రాజు, శ్రీరంగం సురేష్, ఈదునూరి రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, పెద్ది చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్, ఎంపీపీ

దుగ్గొండి : గిర్నిబావి నుంచి దుగ్గొండి మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం గిర్నిబావిలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడారు. దుగ్గొండి, నల్లబెల్లి మండలాలతో పాటు నేషనల్ హైవే, వరంగల్–నర్సంపేట ప్రధాన రహదారిని కలుపుతూ రోడ్డు నిర్మాణం కావడం ఎన్నో రోజుల కల అని అన్నారు. నల్లబెల్లి నుంచి దుగ్గొండికి రూ.15కోట్ల నిధులు మంజూరు కాగా పనులు పూర్తి అయ్యాయన్నారు. దుగ్గొండి నుంచి గిర్నిబావికి రూ. 15 కోట్ల ఆర్అండ్‌బీ నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే పెద్దికే దక్కుతుందన్నారు. మరో రెండు నెలల్లో మండలంలో అన్నీ రోడ్లు పూర్తి కానున్నాయని అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే పెద్దికి ప్రతి వ్యక్తి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, కాట్ల భద్రయ్య, సర్పంచ్‌లు ఓడేటి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీలు,విజయ, మమత, నాయకులు తోటకూరి రాజు, మహిపాల్‌రెడ్డి, యారశ్రీనివాస్, మాలగాని రామారావు, కందికొండ శంకర్, గొర్రె శ్రీనివాస్, తుమ్మలపెల్లి మహేందర్, మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రజక సంఘం నాయకులు

రాయపర్తి : ఈనెల 29న జనగామలో నిర్వహించనున్న రజక వృత్తిదారుల రాష్ట్ర మూడో మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకుడు భూమ రంగయ్య కోరారు. శుక్రవారం మండల రజక వృత్తిదారుల సంఘం నాయకులతో కలిసి వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. రజకులు ఐక్యతగా వ్యవహరిస్తూ తమ హక్కుల సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు. రజకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో దూదిగాని లింగయ్య, లొంక ఐలయ్య, చిట్యాల సమ్మయ్య, మచ్చ సత్యం, నీలయ్య, రమేష్, కనకయ్య, వెంకన్న, కొమురయ్య పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం



రాగి ఇడ్లీలను విద్యార్థులకు వడ్డిస్తున్న శ్వేత

వర్ధన్నపేట : చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రచారి తెలిపారు. శుక్రవారం గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజేంద్రచారి మాట్లాడుతూ.. మార్చి 18న అంతర్జాతీయ చిరుధాన్యాల సదస్సును ప్రధాని మోదీ నిర్వహించి చిరుధాన్యాలకు 'శ్రీఅన్న' ఆహారము అని నామకరణం చేశారని అన్నారు. ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి కూడా చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని చెప్పారు. చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన పెంపొందిస్తున్నట్లు తెలిపారు. అల్పాహారంలో ప్రత్యేకంగా రాగి ఇడ్లీలను అందిస్తున్నామని, రాగుల వల్ల కలిగే ప్రయోజనాలపై వారికి అవగాహన కల్పించామన్నారు. బేకరి, జంక్‌ఫుడ్ తీసుకోకూడదని వివరించామన్నారు. సహజ సిద్ధమైన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అశోక్, డిప్యూటీ వార్డెన్ శ్వేత, ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీలత, అభిలాష్, ప్రమోద్ పాల్గొన్నారు.

బ్యాంకుల్లో పొదుపుతో సొమ్ముకు భద్రత

దుగ్గొండి : బ్యాంకుల్లో పొదుపు చేసుకుంటే సొమ్ముకు భద్రతతో పాటు అత్యధిక వడ్డీ అందిస్తామని ఏపీజీవీబీ గిర్నిబావి బ్యాంకు మేనేజర్ వేణుధ నుంజయ అన్నారు. ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా మండలంలోని బిక్కాజిపల్లి గ్రామంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఖాతాదారుడు కేంద్ర బీమా పథకాలు జీవన్‌జ్యోతి, అటల్ పెన్షన్ స్కీమ్, సురక్షా బీమా యోజనలో ప్రీమియం చెల్లించి భద్రత పొందాలన్నారు. ఆర్థిక నేరాలు జరగకుండా ఇతరులకు ఓటీపీలు, ఏటీఎం పిన్‌నంబర్ చెప్పకూడదన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్, విజేందర్, బ్యాంక్‌మిత్ర సరస్వతి, వీఓఏ రజిత పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



కరపత్రాలతో ప్రచారం చేస్తున్న సర్పంచ్, నోడల్ ఆఫీసర్, విద్యార్థులు

నర్సంపేట రూరల్ : బడీడు పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సర్పంచ్ గోడిశాల మమతసదానందం, మండల నోడల్ ఆఫీసర్ గుడిపూడి రాంచందర్‌రావు కోరారు. మండలంలోని గురిజాలలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి సర్కార్ బడుల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారి శ్రీలత రమేష్, ఎస్ఎంసీ చైర్మన్ మడిపెద్ది రాములు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నగదు బదిలీ యోచనలో ప్రభుత్వం



గీసుకొండ: ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



వర్ధన్నపేట: ఎమ్మెల్యేను శాలువాతో సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణులు

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- గొర్రెలకు బదులుగా ఇచ్చే ఆలోచన

గీసుకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు త్వరలో గొర్రెల యూనిట్లకు బదులు నగదు బదిలీ చేయాలనే ఆలోచనలో ఉందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం గొర్రెలు, మేకల పంపకందార్ల సంఘం(జీఎంపీఎస్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ సభ్యులు హనుమకొండలో ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి నగదు బదిలీ చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గొల్లకురుమల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు చల్లా మల్లయ్య, కార్యదర్శి పరికి మధుకర్, ఉపాధ్యక్షుడు కావటి సారయ్య, సహాయ కార్యదర్శి చందు మహేశ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ మంజూరు చేయండి

వర్ధన్నపేట : కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణులు ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను కోరారు. శుక్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, విశ్వబ్రాహ్మణులు రమేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామంలో విశ్వబ్రాహ్మణుల కుల ఆరాధ్య దైవమైన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాన్ని నూతనంగా ఏర్పాటు చేసుకుంటున్నట్లు ఎమ్మెల్యేకు తెలిపారు. కమ్యూనిటీ హాల్ కూడా కావాలని ఎమ్మెల్యేను కోరగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. సర్పంచ్ సుంకరి సాంబయ్య, ఎంపీటీసీ గొడిశాల శ్రీనివాస్, పిట్టల జ్యోతి రమేష్, తూళ్ల కుమారస్వామి, విశ్వబ్రాహ్మణులు శ్రీపతి నాగరాజు, శ్రీరామోజు, యాకాంబ్రచారీ, సత్యం, సిద్దం, సురేష్, కనకాచారి, శ్రీను, పూర్ణచారీ, రాగి, విశ్వరూప చారీ, బాగోజు నరసింహచారి, శివ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి

నర్సంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండోవిడత కంటి వెలుగు శిబిరాన్ని స్థానికులు వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్ తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని 8వ వార్డు నెహ్రూనగర్‌లో శుక్రవారం కౌన్సిలర్ గందె రజితచంద్రమౌళితో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు వంద మంది వరకు కంటిపరీక్షలు నిర్వహించుకోగా కంటి అద్దాలు అవసరం ఉన్న వారికి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బండారి సంతోష్, రామలింగం, రాజేందర్, కన్నయ్య, టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు ఎస్‌కె.ఖాజాబి, ఆర్‌పీ కొంగ శ్రీదేవి, ఏఎన్ఎం, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని మాల్యతండా గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ బోడ సుజాత ఈర్య నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, ఏఎన్ఎం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.